ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.6, కనిష్ఠం 20.8



5

కామారెడ్డి జిల్లా వార్తలు

శుక్రవారం 13 జూన్ 2025



బియ్యం పంపిణీలో రాష్ట్రంలో.. మొదటి స్థానంలో జిల్లా!

- ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ పాయింట్లకు 97 శాతం బియ్యం సరఫరా
- జిల్లాలో 7 ఎంఎల్ఎస్ పాయింట్లు.. 578 రేషన్ దుకాణాలు
- 17,711 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది
- ఇందులో ఇప్పటికే 16,500ల మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాలకు
- కొనసాగుతున్న మూడు నెలల కోటా కింద బియ్యం పంపిణీ
- బియ్యం పంపిణీలో నెలకొంటున్న సర్వర్ సమస్య
- గంటల తరబడి రేషన్ దుకాణాల వద్దే నిరీక్షణ

కామారెడ్డి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్య తరగతి ప్రజలు, రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యాన్ని ముందుగానే సరఫరా చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బియ్యం పంపిణీ కొనసాగుతోంది. అయితే కొన్ని జిల్లాల్లో బియ్యం నిల్వల కొరత నెలకొంటుండగా పంపిణీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాని కామారెడ్డి జిల్లాలో మాత్రం కోటా కంటే ఎక్కువగానే నిల్వలు ఉండడంతో ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు బియ్యం సరఫరాలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంది. 97 శాతం సన్న బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు పౌర సరఫరాల అధికారులు సరఫరా చేశారు. జిల్లాలో రేషన్ దుకాణాల నుంచి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ గత పక్షం రోజులుగా కొనసాగుతునే ఉంది. అయితే రేషన్ దుకాణాల వద్ద సర్వర్ సమస్యతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. వేలిముద్రలు రాక గంటల తరబడి దుకాణాల వద్దే నిరీక్షించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

జిల్లాలో 2.53 లక్షల రేషన్‌కార్డులు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో మొత్తం 578 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2,53,293 రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో ఆహార భద్రత కార్డులు 2,34,730 ఉండగా అంత్యోదయ ఆహార భద్రత కార్డులు 17,664, అన్నపూర్ణ కార్డులు 901 ఉన్నాయి. ఈ కార్డులకు గాను ప్రతీనెల 4,700ల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. ఆహార భద్రత కింద ఒక్కో వ్యక్తికి 6 కిలోల బియ్యం, అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోలు, అన్నపూర్ణకార్డు దారులకు 10 కిలోల చొప్పున సరఫరా చేస్తున్నారు. ప్రతీనెల 1 నుంచి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుంది.

20 వేల మెట్రిక్ టన్నుల వరకు బియ్యం నిల్వలు

వానాకాలం, యాసంగి సీజన్‌లలో రైతుల నుంచి ప్రభుత్వం దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు కేటాయించి సీఎంఆర్ కింద తిరిగి పౌర సరఫరాల శాఖ బియ్యాన్ని సేకరిస్తోంది. ఇదే బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 20వేల మెట్రిక్ టన్నుల వరకు సన్న బియ్యం ఉన్నట్లు సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. ప్రతీనెల జిల్లాలో రేషన్ కార్డుదారులకు 4,700ల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న బియ్యం నిల్వల ప్రకారం ఐదు నెలల వరకు కార్డు దారులకు పంపిణీ చేయవచ్చు. ఇదిలా ఉండగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం, సంక్షేమ హాస్టల్‌లకు సుమారు 600 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తోంది.

రేషన్ దుకాణాలకు చేరిన 97 శాతం బియ్యం

జిల్లా పరిధిలో 578 రేషన్ దుకాణాలు ఉండగా మొత్తం 2,53,293 రేషన్‌కార్డులు ఉన్నాయి. వీరికి మూడు నెలల కోటాకు సంబంధించి 17,711 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ కష్టతరమైనా సాఫీగా వినియోగదారులకు అందించేందుకు పౌర సరఫరాల అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించారు. అయితే మండలస్థాయి గోదాం (ఎంఎల్ఎస్ పాయింట్స్) నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేపడుతున్నారు. ఇప్పటికే 97 శాతం రేషన్ దుకాణాలకు బియ్యం చేరింది. అంటే 16,600ల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రస్తుతం ఆయా రేషన్ దుకాణాల్లో నిల్వ చేశారు. గత పక్షం రోజులుగా అన్ని రేషన్ దుకాణాల నుంచి జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కొనసాగుతోంది. ఈ నెలాఖరు వరకు మూడు నెలల కోటాను ఆయా లబ్ధిదారులకు అధికారులు పంపిణీ చేయనున్నారు. ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు 18 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు.

నెలకొంటున్న సర్వర్ సమస్య

ప్రతీనెల ఆయా నెలకు సంబంధించి మాత్రమే రేషన్ దుకాణాల ద్వారా బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేస్తుంటారు. అయితే వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి బియ్యాన్ని రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వాలు ఆదేశించాయి. దీంతో జూన్, జూలై, ఆగస్టు నెలల కోటాకు సంబంధించి బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నారు. దీంతో కార్డుదారులు ఒక్కసారిగా రేషన్ దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా బియ్యం పంపిణీ కొనసాగుతున్నందున మూడు నెలల కోటాకు ఒక్కో లబ్ధిదారుడు మూడు సార్లు వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సర్వర్ సమస్య నెలకొంటుండడంతో ఒక్కో లబ్ధిదారుడు 10 సార్లు వేలిముద్ర వేసినా రావడం లేదు. దీంతో సర్వర్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయా రేషన్

(మిగతా 8వ పేజీలో)

ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా సీతక్క



నిజామాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా సీతక్కను నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఇప్పటి వరకు ఉన్న ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించింది. ఉమ్మడి జిల్లా పరిధిలో కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ మార్పులను ప్రభుత్వం చేసింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ శాతం సీట్లను సాధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా పరిధిలో కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. పథకాల అమలు మరింత వేగవంతం కావడంతో పాటు వంద శాతం అమలు చేసే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర క్యాబినెట్‌లో ఎవరూ లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో సమయం కేటాయించేందుకు సీతక్కను జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించినట్లు పార్టీ నేతలు భావిస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో బీజేపీ, బీఆర్ఎస్ బలంగా ఉండడం వల్ల పార్టీ క్యాడర్‌ను కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా చేసేందుకు ఇన్‌చార్జి మంత్రిని మార్చినట్లు తెలుస్తోంది.



సమావేశంలో పాల్గొన్న ఆగ్రోస్ చైర్మెన్ (ఇన్‌సెట్‌లో) టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పోచారం

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం

- బాన్సువాడ పట్టణంలో 260 ఇళ్ల మంజూరు
- లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా బిల్లులు
- టెలీ కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ సలహాదారు పోచారం

బాన్సువాడ టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతామని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్, కమిషనర్ శ్రీహరి రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలో మొదటి విడతగా 260 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. వార్డు ఇన్‌చార్జీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం అవసరమయ్యే ఇసుక రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజకవర్గంలో అతి తక్కువ ధరలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. లబ్ధిదాలరుకు బిల్లులు నేరుగా వారి ఖాతాల్లోనే జమ అవుతాయన్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేవారు ఎల్1 కేటగిరీకి, స్థలం లేని వారికి ఎల్ 2 కేటగిరీకి వస్తారన్నారు. స్థలం లేని వారికి త్వరలోనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యేలా చూస్తానన్నారు.



కల్వరాల్‌లో రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఆర్డీవో వీణ

భూ సమస్యల పరిష్కారం కోసమే

భూ భారతి సదస్సులు

సదాశివనగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): భూ సమస్యలను ఎదుర్కొంటున్న వాటి పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీవో వీణ అన్నారు. గురువారం మండలంలోని కల్వరాల్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసమే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో భూ భారతి సదస్సులను చేపట్టిందన్నారు. ఈ సదస్సులు మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా రెవెన్యూ అధికారులకు దరఖాస్తుల ద్వారా సమర్పించాలని కోరారు. సమస్యలపై రైతులు అందిస్తున్న దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని తహసీల్దార్ సత్యనారాయణకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ తిరుపతి, ఆర్ఐ సాహిత్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ఒకరి చేతులు ఒకరు పట్టుకొని వెళుతున్న విద్యార్థినులు

కుంటను తలపిస్తున్న పాఠశాల ఆవరణ

ఎల్లారెడ్డి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిలో గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచి కుంటల తలపించింది. విద్యార్థినులకు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారడంతో ఒకరి చేతు ఒకరు పట్టుకుని బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు పాఠశాల సిబ్బంది వర్షానికి నిలిచిన వర్షపు నీరు దిగువకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాఠశాలలో పుస్తకాలు, షూస్, బెల్టులు అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు : డీఈవో

కామారెడ్డి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాలు, షూస్,బెల్ట్‌లు అమ్మకాలు జరపవద్దని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీఈవో రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి గాను అధిక ఫీజులను వసూలు చేయకూడదని, పాఠశాలల యొక్క పేర్లను మార్చడం చేయవద్దని ఈ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ఆయా పాఠశాలలపై చట్టరిత్యా కేసులు నమోదు చేసి అనుమతులు రద్దు చేస్తామని తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

కామారెడ్డి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): బాల కార్మిక సమస్యను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినం పురస్కరించుకుని పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల నుంచి వచ్చే పిల్లలు విద్యను మధ్యలోనే వదిలి చిన్నతనంలోనే ఉద్యోగాల్లో చేరుతుండడం దురదృష్టకరమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల్లో భాగంగా 14 ఏళ్ల లోపు వయస్సు కలిగిన పిల్లలు తప్పనిసరిగా పాఠశాలల్లోనే ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను పని చేయమని పంపడం వల్ల వారి ఆరోగ్యం, భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. బాల కార్మికులను గుర్తించే విషయంలో గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల, సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కోటేశ్వర్‌లు, డిస్ట్రిక్ చైల్డ్‌ప్రొటెక్షన్ (మిగతా 8వ పేజీలో)

గొడవలు వద్దు.. రాజీముద్దు!



- రేపు జాతీయ లోక్ అదాలత్
- దీర్ఘకాలిక కేసుల పరిష్కారానికి అవకాశం
- సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందంటున్న న్యాయమూర్తులు
- కామారెడ్డి జిల్లాలో 7 బెంచీల ఏర్పాటు

7

భిక్కనూరు వాసులకు టోల్ మినహాయింపు



- భిక్కనూరు వాహనదారులతో ప్రత్యేక సమావేశం
- వాహనదారులు తప్పకుండా ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలి
- టోల్‌ప్లాజా మేనేజర్లు

నాగిరెడ్డిపేటలో వెలిగిన వీధి లైట్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మరమ్మతులు నిర్వహిస్తున్న దృశ్యం

నాగిరెడ్డిపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట కేంద్రంలోని గోపాల్‌పేట్ ఇందిరానగర్ కాలనీలో వీధి లైట్లకు సంబంధించి చెడిపోయిన ఎంసీబీని, కాలిపోయిన వైర్లను తొలగించి మరమ్మతు పనులు జరిపి కాలనీలో వీధి లైట్లు వెలిగేలా గ్రామ పంచాయతీ అధికారులు తగు చర్యలు చేపట్టారు. వీధి లైట్లకు సంబంధించిన ఎంసీబీ చెడిపోయి, వైర్లు కాలిపోయి గత నాలుగు రోజులుగా కాలనీలో వీధిలైట్లు వెలగక పోవడంతో, కాలనీలో అంధకారం చోటు చేసుకోవడంతో గురువారం 'ఆంధ్రజ్యోతి'లో 'నాలుగు రోజులుగా వెలగని వీధి లైట్లు, కాలనీలో అంధకారం' శీర్షికన వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు గ్రామ పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య వెంటనే స్పందించారు. గ్రామ పంచాయతీ ఎలక్ట్రిషియన్‌చే కాలనీ వీధిలైట్లకు సంబంధించిన ఎంసీబీ, కాలిపోయిన వైర్లను తొలగించి మరమ్మతు పనులు చేపట్టి వీధిలైట్లు వెలిగేలా చర్యలు చేపట్టారు. దీంతో 'ఆంధ్రజ్యోతి'కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

మోగిన బడి గంట

- పునఃప్రారంభమైన పాఠశాలలు
- తొలిరోజు అత్యల్పంగా విద్యార్థుల హాజరు
- పాఠశాలలు తెరిచినా సమస్యలు యధాతథం



పాఠశాలలో ప్రార్థనకు హాజరైన విద్యార్థులు

కామారెడ్డి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులతో నిన్న, మొన్నటి వరకు ఆట పాటలతో ఉల్లాసంగా గడిపిన విద్యార్థులు గురువారం బడి గంట మోగడంతో పాఠశాలలకు పరుగులు పెట్టారు. తొలిరోజు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సందడి అంతంత మాత్రంగానే ఉంది. మొదటి రోజు అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు తెరుచుకోగా పాత సమస్యలే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో స్వాగతం పలికాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పలుచగా కనిపించగా కొన్ని పాఠశాలలు రెండంకెలు మించి విద్యార్థులు రాకపోవడం గమనార్హం. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయులే ఎక్కువగా హాజరవ్వడంతో బంద్ వాతావరణం కనబడింది. అయితే సెలవుల్లో మైదానంలో, చెట్ల నీడన ఆటలాడుతూ సేదతీరిన పిల్లలు మొదటి రోజు పాఠశాలలకు కాస్త భారంగానే వచ్చారు. కొందరి పిల్లలు పాఠశాలలకు వెళ్లమంటూ మారం చేస్తూ రోదించిన దృశ్యాలు అక్కడక్కడ చోటు చేసుకున్నాయి. ఏది ఏమైనా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు అలాగే ఉండడంతో గత సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవు.

తొలిరోజు అత్యల్పంగానే విద్యార్థుల హాజరు

వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు పునః ప్రారంభమైన తొలిరోజు విద్యార్థులు అత్యల్పంగానే హాజరయ్యారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయులు ఎక్కువుగా హాజరయ్యారు. పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను మరో నాలుగైదు రోజుల తర్వాత పాఠశాలలకు పంపే ఆలోచన చేయడంతో పాఠశాలల్లో విద్యార్థులు హాజరు అంతంత మాత్రంగానే ఉంది. జిల్లా కేంద్రంలోని గంజ్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలను అందించారు. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో సైతం విద్యార్థులు హాజరు అంతగా లేకపోవడంతో మధ్యాహ్నం వరకే పాఠశాలలు కొనసాగించి ఆ తర్వాత మూసివేశారు. మొదటిరోజు వేసవిలో వారు వెళ్లిన టూర్‌లు, ఆడుకున్న ఆటలు, శుభకార్యాలు తదితర అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో పంచుకోవడంలోనే మొదటిరోజు గడిచిపోయింది.

సమస్యలు యధాతథం

ప్రభుత్వ పాఠశాలల్లో ఎప్పటిలాగే సమస్యలు విద్యార్థులకు స్వాగతం పలికాయి. స్కావెంజర్‌లు లేకపోవడంతో మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాఠశాలలను శుభ్రం చేయించినా పైపైనే పారిశుధ్య పనులు జరిగాయి. ఇక పరిసరాల్లోని పిచ్చి మొక్కలు చెత్తా చెదారం అలానే ఉండిపోవడంతో పాటు దాదాపు నెలన్నర పాటు పాఠశాలలకు సెలవులు కావడంతో ఆకతాయిలు ఆయా పాఠశాలల ప్రాంగణంలో మద్యం తాగుతూ పగులకొట్టిన గాజు పెంకులు విద్యార్థులకు ఇబ్బందులను కల్గించాయి.



ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, డ్రెస్సులు అందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న డీఈవో అశోక్

జక్రాన్‌పల్లి, జూన్12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగాగురువారం మండలంలోని లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్త కాలు, నోట్‌బుక్స్, స్కూల్ యూనిఫామ్‌లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఐడీసీ ఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, లింగన్న, మాజీ సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నవీపేట మండల కార్యవర్గం ఎన్నిక

నవీపేట,జూన్12(ఆంధ్రజ్యోతి): మండల బీజేపీ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని తడగామలో జరిగిన మండల కమిటీ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు సరిన్, మండల ఇన్‌చార్జి సుధాకర్ చారిల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. బీజేపీ మండల ఉపాధ్యక్షులుగా కోరే గంగాధర్, అజయ్, శ్రీనివాస్, వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా మంత్రి రాజేందర్ గౌడ్, నీరడి భూషణ్‌తో పాటు 46మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశీమోహన్, శ్రీనివాస్ గౌడ్, నాగభూషణ్, ఆనంద్, శ్రీకాంత్, రాజశేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేశారు.

డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాల విడుదల

బోధన్‌రూరల్,జూన్12(ఆంధ్రజ్యోతి): బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటనమాస్ 2వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బుధవారం తెలంగాణ యూనివర్సిటీ సీవోఈ ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్, ఎస్ఈవోఈ డాక్టర్ శాంతబాయి ఆధ్వర్యంలో బోధన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సురేష్, సీవోఈ డాక్టర్ కే.రాజు, ఏసీఈవో డాక్టర్ ఏ.బాబురావులు రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. సెకండ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ఆన్ వెబ్ లింక్ ద్వారా ఫస్ట్ సెమిస్టర్ బ్యాగ్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఆన్ వెబ్ లింక్ ద్వారా సందర్శించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ వివరించారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



టాక్లీలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



వేల్పూర్ రెవెన్యూ సదస్సులో ..

కోటగిరి,జూన్12(ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టంతో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల్లో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ గంగాధర్ పేర్కొన్నారు. పొతంగల్ మండలంలోని టాక్లీ, కోటగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. సదస్సుల్లో పలువురు దరఖాస్తు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్‌లు అజీజ్, మధు తదితరులున్నారు.

ఎడపల్లి: రైతుల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి రైతులను భూసమస్యల నుంచి విముక్తి కలిగించాలనే సంకల్పంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, అందులో భాగంగా గురువారం ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగిందని, భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్‌లు అనూష, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, కుర్నాపల్లి గ్రామ రైతులు తదితరులున్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూసమస్యల పరిష్కారం కోసం రైతులు సదస్సుకు హాజరై దరఖాస్తులు చేసుకున్నారు. 160 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఆర్ఐ ప్రవీణ్, తహసీల్దార్ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలంలోని లక్కోర, వేల్పూర్ గ్రామాలలో గురువారం తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో ఆయా గ్రామాల రైతులు తమ భూమిపరమైన సమస్యలపై దరఖాస్తులను అధికారులకు అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన ఎటువంటి సమస్యలున్న దరఖాస్తులు చేస్తు వాటిని పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, రెవెన్యూ సిబ్బంది మహేష్, శేఖర్, అలేఖ్య, శారా, శ్రీనివాస్, ప్రజ్ఞ, ఉమ, తులసినాయక్, అలేఖ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు వినోద్ కుమార్, విజయ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:రైతులు తామ వ్యవసాయ భూములకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా తగు అధారాలతో దరకాస్తులు సమర్పిస్తే సత్వరపరిష్కారం అవుతాయని కమ్మర్‌పల్లి తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని బషీరాబాద్ గ్రామంలో గురువారం నిర్వహిచిన రెవవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల మురళి, వెన్నెల దేవేందర్, మారంపల్లి ఆశన్న, రైతులు సక్కరం నర్సయ్య, అప్పయ్య తదితర రైతులు, ఆర్ ఐ శరత్ , ఏఆర్ఐ ప్రదీప్ రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

ఉమ్మడి మండలంలో పాఠశాలల పున: ప్రారంభం

కోటగిరి,జూన్12(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పొతంగల్ మండలాల్లో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పునర్ ప్రారంభయ్యాయి. ఉదయం నుంచే వర్షం కురియడంతో పాఠశాలలకు విద్యార్థుల హాజరుశాతం అంతంత మాత్రంగానే ఉంది. పలు పాఠశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థులకు అడ్మిషన్లు అందించారు.

నవీపేట: మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం గురువారం పునః ప్రారంభమయ్యాయి. పాఠశాలలను మామిడి కొమ్మలతో అలంకరించారు. పలు పాఠశాలలకు చేరుకున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు పూల గుత్తులు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి : ఎమ్మెల్యే



అంకాపూర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్,జూన్12 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించి విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెంచివారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటకార్యక్రమానికి ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రభుత్వ బడులు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగావిద్యబోధన అందిస్తున్నాయని అన్నారు. విద్యతో పాటు క్రీడలు,మానసిక ఉల్లాసం కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేరాకేష్‌రెడ్డి చిన్నారులకు అక్షరభ్యా సం చేయించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో ఎంపీడీవో బ్రహ్మానందం, ఎంఈవో రాజ్‌గంగారాం,ఏపీవో గంగా రాం, హెచ్ఎంలు నర్సయ్యసుభాషిణి, ఉపాధ్యాయులు, వీడీసీసభ్యులు పాల్గొన్నారు.

ఒకరికి నాలుగురోజుల జైలుశిక్ష

ఆర్మూర్‌టౌన్, జూన్12 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌కి చెందిన షేక్ షైమాద్‌కు సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ నాలుగు రోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. షేక్ షైమాద్ మధ్యరాత్రి సమయంలో హోటల్ నడుపుతుండడంతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగ శిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఇరిగేషన్ స్థలాలను కాపాడాలని వినతి

ఆర్మూర్ టౌన్, జూన్12 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా ఏడవవార్డులో ఇరిగేషన్ స్థలాలను కాపాడాలని మున్సిపల్ కమీషనర్ రాజుకు గురువారం బీజేపీ నాయకుడు ఖాందేష్ ప్రశాంత్ వినతి పత్రం అందజేశారు. విజేత అపార్ట్‌మెంట్ పక్కన ఇరిగేషన్ స్థలంలో అక్రమంగా బోరువేసి వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టి ఇరిగేషన్ స్థలాలను కాపాడాలని ఆయన వినతి పత్రంలో కోరారు.



మెండోరాలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్



పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు

విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

● మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి

మెండోర, జూన్12 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాదించాలనుకుంటే అది చదువుతోనే మాత్రమే సాధ్యమవతుతుందని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తువులు ఏఎంసీ చైర్మన్, ఎంఈవో అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు, దుస్తువులు పాఠశాలకు చేర్పిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాటశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్:ముప్కాల్ పాఠశాలలో గురువారం ప్రభుత్వం విద్యార్థులకు సమకూర్చిన ఏకరూప దుస్తువులను ఎంపీడీవో నరేష్‌ఆనంద్ పంపిణీ చేశారు. పాఠశాలల పునప్రారంభం రోజున విద్యార్థులకు ఏకరూప దుస్తువులు పంపిణీ చేయాలనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు వీటిని అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అన్ని వసుతులు కల్పిస్తున్నామని విద్యార్థుల తల్లి దండ్రులను పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గంగారాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎడపల్లి:ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గురువారం ఇందిరా క్రాంతి పథకం ద్వారా ఏకరూప దుస్తులను పంపిణీ చేసినట్లు ఏపీఎం గంగారాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామంలోని హైస్కూల్, ప్రైమరీ, ఉర్దూ మీడియం పాఠశాలలతోపాటు జైతాపూర్ గ్రామంలోని ప్రైమరీ, ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రైమరీ, ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు మొదటి విడతగా ఏకరూప దుస్తులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో శివ లింగాలప్ప, ఐకెపి సీసీలు భాస్కర్, రషీద్, మధు, సాయిలు, వీఓఏలు, విద్యార్థులు తదిరతులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌రూరల్: భీమ్‌గల్‌లోని మెండోర,బాబానగర్ గ్రామాల్లో గురువారం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులకు ఎంపీడీవో గంగులసంతోష్‌కుమార్ ఏకరూప దుస్తువు లు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వామి, ఏపీఎం రవీందర్,సీసీలు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, గంగ, లలిత పాల్గొన్నారు.

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురువారం పాఠశాలల పునప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి కోశాధికారులు కాటిపల్లి మహిపాల్‌రెడ్డి, సుమన్, పంచాయితీ కార్యదర్శి శేఖర్, హెచ్ఎం సురేష్‌కుమార్, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రుద్రూరు: రుద్రూరు మండలంలోని రాయకూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 90మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఐవోఏ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రాష్ట్రంలో అన్నివర్గా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, విద్యాభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని ఈ పథకాలను సద్వినియోగం చేసుకుంటు అభివృద్ధిలో సాగాలని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. కేజీబీవీలో విద్యార్థినిలకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ ఎంపీడీవో రాజా శ్రీనివాస్, ఎంఈవో ఆంధ్రయ్య , ప్రత్యేక అధికారిని గంగామణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట రవి, జిల్లా నాయకులు పడిగెల ప్రవీన్, తక్కురి దేవేందర్, బుచ్చి మల్లయ్య, సింగిరెడ్డి శేఖర్, జైడి శ్రీనివాస్, రంజీత్, శివ,సిసిలు రవి, లేఖ్య, మహిళ సంఘాలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాక్లూర్:మండల కేంద్రంలో మాక్లూర్ ప్ర భుత్వ పాఠశాలలో విద్యార్థులకు నిజామాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు అన్ని వసతులు కల్పిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు. ఈకార్యక్రమలో అధ్యాపక బృందంతో పాటు విద్యా ర్థులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మండల విద్యాధికారి తమ్మిరెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ పాఠ్యపుస్తకాలను గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు బాలరాజు, రమణచారి, సాగర్, నర్సింహామూర్తి, పురుషోత్తం, గంగాశంకర్, వినయసాగర్, కృష్ణ, వేణుగోపాల్,స్వరూపరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించబడుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాలూర తహసీల్దార్ శశిభూషణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అశోక్, దేవురావు, విఠల్, అంబాదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్‌రాజ్, అశోక్, కస్తూరి,హన్మాండ్లు, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలంలోని పడిగెల, మోతె గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. పడిగెల గ్రామ ఉన్నత పాఠశాలలో స్థానిక సొసైటీ చైర్మన్ యాల్ల హన్మంత్‌రెడ్డి, మోతె పాఠశాలలో హెచ్ఎం వైద్యగణేష్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి కమిటి స్వీకర్లు జగదీశ్వర్‌రెడ్డి, సాయిరాంల చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రామచందర్, సరోజిని, వైద్యగణేష్, ఉపాధ్యాయులు నారాయణ, అజయ్, గోదావరి,కృష్ణవేణి, గణేష్, మహేందర్, రత్నయ్య, కవిత, శ్రావణశ్రీ, సురేష్ కుమార్,వీడీసీసభ్యులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందజేసే ఉచిత పాఠ్యపుస్తకాలను, నోటుపుస్తకాలను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కృష్ణకుమార్ పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు సతీష్ అమ్మఆదర్శపాఠశాల కమిటీ సభ్యులు మహిళ సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో 'అమ్మమాట.. అంగన్‌వాడీ బాట'

కోటగిరి,జూన్12(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పొతంగల్ మండలాల్లో గురువారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులను స్వాగతించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారులకు యూనిఫామ్‌లను అందిస్తామని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కొమురమ్మ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లలకు ఎత్తు, బరువు పరిశీలించారు. అనంతరం చిన్నారులతో కలిసి బిర్యాని తిన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు బాలలక్ష్మి, సుజాత, కల్పన, శ్రీప్రియ, సావిత్రి, జమున, కృష్ణ కుమారి పాల్గొన్నారు.

ఎడపల్లి: ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో మండలంలో చేపట్టిన అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని గురువారం ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గల అంగన్ వాడీ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ఇంచార్జీ అంగన్‌వాడీ టీచర్ రిబికా, వాలంటీర్ ప్రియాంక, ఏఎన్ఎం మహేశ్వరి, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మాక్లూర్:మండలంలోని మాదాపూర్ గ్రామంలో అంగన్‌వాడి కేంద్రం వారు గురువారం అమ్మమాట అంగన్‌వాడి బాట అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడి కేంద్రాలను నడుపుతున్నామని తెలిపారు. ఆటపాట, ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మధ్యాహ్న భోజనం, పాలు, గుడ్లు, పిల్లలకు స్నాక్స్ అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో అంగన్‌వాడి సూపర్ వైజర్ మమత, ఏఎన్ఎం కమల, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్:ఆర్మూర్ మున్సిపల్ పరిధి లోని మామిడిపల్లిలో గురువారం ఐడీసీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడి కేంద్రాలలో అడ్మిషన్లు పెంచే లక్ష్యంతో ఇంటింటికి వెళ్లి చిన్నారులను అంగన్‌వాడిలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సీడీపీవో భార్గవి మాట్లాడుతూ రెండున్నర ఏళ్లు నిండిన ప్రతీ చిన్నారులు ప్రీస్కూల్ విద్యను అభ్యసించాలని అంగన్‌వాడిలో విద్యతో పాటు పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. అంగన్‌వాడిలో ఎల్‌కేజీ, యూకేజీ బుక్స్ , డ్రాయింగ్ వర్క్యుబుక్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. పిల్లలకు ఉదయం స్నాక్స్ మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేస్తున్నామని అంగన్‌వాడి కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడి టీచర్లు జగదాంబ, శైలజ, పద్మ లక్ష్మీ పాల్గొన్నారు.



కోటగిరిలో అంగన్‌వాడీ బాట నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలో పలు అంగన్‌వాడి సెంటర్‌లో అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో భార్గవి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్యను బోధిస్తు మధ్యాహ్న బోజనం అందిస్తున్నామని అన్నారు. ఎల్‌కేజీ, యూకేజీ పుస్తకాలు, డ్రాయింగ్, వర్క్‌బుక్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నలిని, శ్రీదేవి, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అంగన్‌వాడి కేంద్రాల్లో కూడా ప్రీస్కూల్ స్కూల్ ప్రకారం చెప్పడం ఉంటుందని ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత అన్నారు. గురువారం వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో స్వర్ణలత హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీవో స్వర్ణలత మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతీరోజు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉషారాణి, అంగణ్‌వాడి టీచర్లు అనిత, సుభద్ర, రజిని, ఆయలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

భవానీపేటలో ప్రభుత్వ పాఠశాల ప్రారంభం



ప్రారంభించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్‌రూరల్,జూన్12(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని భవానీపేట్ గ్రామంలో గత 11సంవత్సరాల నుండి విద్యార్థులు లేని కారణంగా మూతబడినటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా పునరుద్ధరింపబడి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ మూతబడిన పాఠశాలలను తిరిగి తెరిపించుట అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీవో, ప్రత్యేక అధికారి మధుకర్, పెంటాఖుర్దు కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రత్నాకర్, శివన్నారాయణ, కిషోర్ చౌదరి, ఉపాధ్యాయులు కార్తీక్, సీఆర్‌పీ విజయ్, గ్రామ సెక్రెటరీ రాధరాణి, యువకులు భూమేష్, రాజు, శివ, స్వామి, గ్రామ పెద్దలు పోశెట్టి, గంగాధర్, అచ్యుత్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా

భిక్కనూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామం వద్ద 44వ జాతీయరహదారిపై గోదుమల లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బుధవారం తెల్లవారుజామున బోల్తా పడింది. మధ్యప్రదేశ్ నుండి హైదారాబాద్ వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తాపడగా లారీ డ్రైవర్ స్వల్పగాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో లారీలోని గోధుమ సంచులు రోడ్డుపై, బయటపడగా మరోలారీలో వీటిని తరలించారు. కాగా ముందు వెళ్తున్న లారీని తప్పించబోయి ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా కొద్దిసేపు రోడ్డుపై వాహనాలు నిలిచిపోగా జీఎంఆర్, పోలీసు సిబ్బంది ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరో యువకుడి మృతి

నందిపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ నల్లమందు సందీప్ (18) అనే యువకుడు గురు వారం మృతి చెందాడు. ఈ నెల 10న హైదరాబాద్‌లోని తార్నాకలో తా త్కాలిక నివాసం ఉంటున్న వేముల రంజిత్(19) అలియాస్ ద్యావల్ల సిద్ధూ, నల్లమందు సందీప్ (18), శివరాం(19)లు కలిసి అల్వాల్‌లో నివాసం ఉంటున్న తన స్నేహితుడు బాను జన్మదిన వేడుకలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మంగళవారం తెల్లవారు జామున సుమారు 4గంటల ప్రాంతంలో సికింద్రాబాద్ హెచ్ఎండబ్ల్యూఎస్ పంప్‌హౌస్ వద్ద వారు నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి మెట్రో పిల్లర్‌ను డీకొట్టింది.పాతూర్‌కు చెందిన వేముల రంజిత్(19) మృతి చెందాడు. అలాగే నందిపేట మండలంలోని చౌడమ్మ కొండూర్‌కు చెందిన నల్లమందు సందీప్ (18) తీవ్రగాయాలతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. శివరాం (19) అనే యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సందీప్ మృతి చెందడంతో కొండూర్‌లో విషాద చాయలు అలుముకున్నాయి.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ

నవీపేట,జూన్12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లింగమయ్య గుట్ట కాలనీలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగిందని ఎస్ఐ వినయ్ తెలిపారు. గుర్తు తెలియని దొంగలు ఆలయ గేటుతో పాటు తలుపులకు ఉన్న తాళాలను తొలగించి లోపలికి ప్రవేశించారని అన్నారు. ఆలయం లోపల ఉన్న పంచలోహ విగ్రహంతో పాటు ఇత్తడి, రాగి వస్తువులతో తయారు చేసిన పలు వస్తువులు, మైక్ సెట్, అంప్లిప్లయర్ తదితర వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యుడు శేఖర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహంతం చెరువులో వ్యక్తి మృతదేహం

నవీపేట,జూన్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహంతం చెరువులో గురువారం సాయంత్రం వ్యక్తి మృతదేహం కనిపించిందని గ్రామస్థులు తెలిపారు. మృతుడికి సుమారు 25 సంవత్సరాల వయసు ఉంటుందని వారు పేర్కొన్నారు. వ్యక్తి మృతదేహం విషయంపై పోలీసులకు సమాచారం అందించినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎస్ఐ వినయ్‌ను వివరణ కోరగా మహంతం చెరువులో వ్యక్తి మృతదేహం ఉన్న విషయం తమకు సమాచారం అందిందని అన్నారు.

పడిగెలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పడిగెలలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న విద్యార్థులు

వేల్పూర్, జూన్12 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పడిగెల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 2001-02 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తామందరం 23 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకోవటం ఆనందందగా ఉందని పూర్వ వి ద్యార్థులు అన్నారు. అనంతరం వారు చదువుకున్న తరగతి గదుల్లోకి వెళ్లి కూర్చొని చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి చేష్టలను నెమరువే౼సుకున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులు రంగచారి, మదన్‌మోహన్,నర్సింహులు,వెంకటనర్సయ్య, నారాయణ,గోపీనాద్, శ్రీమన్నారాయణ,రవికుమార్‌ల కాళ్లు కడిగి శాలువతో సన్మా నించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు వారి కుటుంబ వివరాలను, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సహపంక్తి బోజనం చేశారు.

బైక్ దొంగతనం బయట పడుతుందనే హత్య

● యువకుడి హత్య కేసులో నిందితుడి అరెస్టు

నిజామాబాద్ అర్బన్, జూన్12 (ఆంధ్రజ్యోతి): తాను చేసిన బైక్ దొంగతం ఎక్కడ బయట పడతాడో అని భయంతో యువకుడిని హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నగరంలో పాంగ్రా పాంత్రంలో ఈ నెల 9న హత్యకు గురైన దోశి వసంత్‌కుమార్ హత్య కేసును చేధించినట్లు ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి తెలిపారు. హత్యకు గల కారణాలను ఆయన గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గాజుల్ పేట్‌లోని బురుడుగల్లీకి చెందిన సర్దార్ తేజ సింగ్ జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడేవాడు. అదే క్రమంలో ఈ నెల 7న నగరంలోని గంగాస్థాన్‌ఫేజ్-2 ప్రాంతంలో ఒక ద్విచక్రవాహనాన్ని దొంగిలించాడు. దొంగిలించిన బైక్‌ను అమ్మేందుకు ఈ 9న నగరంలోని ఆర్యనగర్‌లో గల సంజీవరెడ్డి కాలనీకి చెందిన తన స్నేహితుడైన దోశి వసంత్‌కుమార్‌ను సంప్రదించాడు. తనకు డబ్బులులు అవసం ఉన్నాయని తన బైక్ పై రూ. 25 వేలు రుణం ఇప్పించాలని కోరాడు. వసంత్‌కుమార్ వాహనానికి సంబంధించిన పత్రాలు ఇస్తే రెండు మూడు రోజుల్లో రుణం ఇప్పిస్తానని చెప్పాడన్నారు. దీంతో సర్దార్ తేజసింగ్ ఆ వాహనం తన మిత్రుని పేరు మీద ఉందని ఎలాగైన రుణం ఇప్పించాలని బ్రతిమిలాడాడు. వసంత్‌కుమార్ తాను తాకట్టుపెట్టుకుని రూ.3వేలు ఇచ్చాడు. అనంతరం ఇద్దరు కలిసి పాంగ్రా ప్రాంతంలో మద్యం తాగారు. ఈ క్రమంలో వసంత్‌కుమార్ నిలదితున్ని నిలదీశారు. దీంతో తాను చేసిన దొంగతనం బయట పడుతుందని సర్దార్ తేజ్‌సింగ్ పక్కనే ఉన్న బండరాయితో వసంత్ కుమార్ తలపై , ముఖంపై బలంగా బదాడు దీంతో వసంత్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు నాలుగో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో బాగంగా పాంగ్రా బోర్గాం(పి) గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న సర్దార్ తేజ్ సింగ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకునానట్లు పోలీసుల తెలిపారు. దీంతో పోలీసులు నిందితున్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించిన బండరాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేధనలో ప్రతిభ కనబరిచిన నేరసుడి నపట్టుకున్న నిజామాబాద్ టౌన్ సీఐ శ్రీనివాస్‌రాజ్ నాల్గో టౌన్ ఎస్సైశ్రీకాంత్, సిబ్బంది, ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి అభినందిచారు.



నిందితుడితో టౌన్ సీఐ శ్రీనివాస్‌రాజ్, నాల్గోటౌన్ ఎస్సై శ్రీకాంత్


నిజామాబాద్ నగరంలో వర్షంలో పాఠశాలకు వస్తున్న విద్యార్థులు


తల్లిదండ్రులతో కలిసి వెళ్తున్న విద్యార్థులు


బోర్గాం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు

ఫొటో న్యూస్

ఉమ్మడి జిల్లాలో మోగిన బడి గంట

● సమస్యలతో విద్యార్థులకు ఇబ్బందులు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బడిగంటలు మోగాయి. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ఉత్సాహంగా వచ్చిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో స్వాగతం పలికాయి. వర్షం కురవడంతో చాలా పాఠశాలల ప్రాంగణాలు చిత్తడిగా మారాయి. పలు పాఠశాలల్లో ఉన్న గ్రౌండ్లు వర్షం నీటితో చెరువులను తలపించాయి. వర్షం నీరు నిండిపోవడంతో విద్యార్థులు నీళ్లలోనే నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి కనిపించింది. పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా పలుచోట్ల స్కూల్ బస్సులను ఆర్టీఏ అధికారులు తనిఖీ చేశారు.

● (ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్)



స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు


నిలిచిన వర్షం నీటిలోనే బోర్గాం పాఠశాలకు వస్తున్న విద్యార్థులు


గౌతంనగర్ ప్రాథమిక పాఠశాలలో తొలిరోజు తక్కువ సంఖ్యలో హాజరైన విద్యార్థులు

కంఠం ఊర చెరువులో 20కిలోల చేప లభ్యం


20కిలోల చేపతో గూండ్ల రాజేశ్వర్

నందిపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంఠం గ్రామంలో ఊర చెరువులో 20 కిలోల బరువున్న చేప లభ్యమైంది. గ్రామానికి చెందిన గూండ్ల రాజేశ్వర్ ప్రతీరోజు లాగానే ఊర చెరువులో చేపలు పట్టడానికి గురువారం ఉదయం వెళ్లారు. వల విసరగానే అందులో 20 కిలోల బరువున్న చేప పడింది. దీంతో రాజేశ్వర్ ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. చెరువులలో 20 కిలోల బరువున్న చేపలు లభ్యం కావడం ఇదే మొదటి సారని భోజన్న వ్యాఖ్యానించారు. కిలో విలువ రూ.160 నుంచి రూ.300 పలికినట్లు గ్రామస్తులు తెలిపారు.

కన్నుల పండువగా గంగమ్మ కల్యాణం


భిక్కనూరులో గంగమ్మ కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలను గంగపుత్రసంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మ వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని విధులగుండా ఊరేగించి ఆలయ ప్రాంగణంలో అమ్మవారి కళ్యాణాన్ని వేదబ్రాహ్మణుల మంత్రోచ్చరణల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. ఈ మేరకు మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తెప్పను తయారు చేసి డప్పుచప్పుళ్ల నడుమ స్థానిక చెరు వులో వదిలారు.

సాహితీ శిఖరం సినారె


సినారె చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న తెరవే ప్రతినిధులు

కామారెడ్డి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): సాహితీ శిఖరం సినారె (సి.నారాయణరెడ్డి) అని తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాలలో సి.నారాయణరెడ్డి వర్ధంతి సభను నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వంభర కావ్యానికి జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకుని తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చాటిన గొప్ప సాహితీవేత్త సీనారె అన్నారు. సాహిత్యంలోనే కాకుండా సినీ ప్రపంచంలో కూడా తన అక్షరాల జెండాను ఎగురవేసి గజల్ రంగంలో రారాజుగా నిలిచి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గొప్ప సాహితీ వేత్తగా తెలంగాణ వైభవాన్ని ప్రతిభను తెలిపిన గొప్ప కవిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరవే జిల్లా ప్రతినిధులు నర్సయ్య, లింగం, చంద్రకాంత్, రవీందర్ పాల్గొన్నారు.

గొడవలు వద్దు.. రాజీముద్దు!

● రేపు జాతీయ లోక్ అదాలత్ ● దీర్ఘకాలిక కేసుల పరిష్కారానికి అవకాశం
● సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందంటున్న న్యాయమూర్తులు ● కామారెడ్డి జిల్లాలో 7 బెంచీల ఏర్పాటు

కామారెడ్డిటౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చిన్నచిన్న తగదాలతో మనస్పర్ధలు ఏర్పరచుకుని పోలీసుస్టేషన్, కోర్టు మెట్లు ఎక్కుతూ దీర్ఘకాలీకంగా మానసికంగా ఎంతోమంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. క్షణికావేశంలో ఒకరిపై ఒకరు ఆధిపత్యం పొందేందుకు కేసులు నమోదుచేసుకుంటూ కక్షలను పెంచుకుంటున్నారు. ఆ కేసులు ఏళ్లకొద్ది పరిష్కారం కాకుండా కోర్టుల చుట్టు తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి చిన్నచిన్న కేసుల సత్వర పరిష్కారం లక్ష్యంగా న్యాయస్థానాలు సువర్ణవకాశం కల్పిస్తున్నాయి. రాజీమార్గమే రాజమార్గమంటూ వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితాంతం కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయంటూ లోక్‌అదాలత్ వేదికగా కేసులను పరిష్కరించనున్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద కోర్టులలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, జిల్లా జడ్జీల చేతుల మీదుగా లోక్‌అదాలత్ పోస్టర్‌లను ఆవిష్కరించారు.

లోక్ అదాలత్ అంటే..

వివాదాలను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి ఏర్పడిన ఉప న్యాయ వేదికనే లోక్‌అదాలత్. కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడం దీని ప్రధాన ఉద్దేశం. సిట్టింగ్‌లేదా పదవీ విరమణ పొందిన న్యాయమూర్తి చైర్మన్‌గా, ఒక న్యాయవాది సభ్యులుగా లోక్ అదాలత్ సాగుతుంది. ఇక్కడ రెగ్యులర్ కోర్టులో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాటితో పాటు ప్రీ లిటిగేషన్ కేసులను సైతం పరిష్కరిస్తారు. ఇరువర్గాలు ఓ అవగాహనకు వచ్చి రాజీకుదిరితే అక్కడికక్కడే కేసు పరిష్కారవుతుంది. ఇది పూర్తిగా చట్టబద్దత కలిగిన అంతిమ తీర్పు కావడంతో మళ్లి అప్పీల్ చేసు కునే వీలు లేదు. న్యాయ సేవాధికారసంస్థ ద్వారా ఉచిత సేవలు అందు తాయి.

న్యాయ సేవాధికార సంస్థ పర్యవేక్షణ

ఈ లోక్‌అదాలత్ కేసులకు సంబంధించి న్యాయ సేవాధికార సంస్థ రంగంలోకి దిగి పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి దిశానిర్ధేశం చేస్తారు. లోక్‌అదాలత్ మొత్తాన్ని న్యాయ సేవాధికార సంస్థ పర్యవేక్షిస్తుంది. కాగా రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఇరువర్గాలు విజయం సాధించినట్లే అందుకే చాలాకాలం నుంచి కోర్టుల చుట్టు తిరుగుతున్న కక్షిదారులు లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడమే ఉత్తమమని న్యాయమూర్తులు సూచిస్తున్నారు. కాగా ఆయా కోర్టుల్లో లోక్‌అదాలత్ కార్యక్రమానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు.


లోక్ అదాలత్ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు

7 బెంచీల ఏర్పాటు

జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా కేసు పరిష్కారానికి జిల్లాలో మొత్తం 7 బెంచిలు ఏర్పాటు చేశారు. ఇందులో కామారెడ్డిలో4 ఎల్లారెడ్డి1 , బాన్సువాడ 1, బిచ్కుందలో 1 బెంచీలు ఏర్పాటు చేసి కేసుల పరిష్కారం చేయనున్నారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, యాక్సిడెంట్ కేసులు, తగదా పడ్డకేసులు, చీటింగ్ కేసులకు సంబంధించిన, వివాహ బంధానికి సంబంధించిన, చిన్నచిన్న దొంగతనాలు, చెక్ బౌన్స్ తదితర కేసులను పరిష్కరించనున్నారు. దీర్ఘకాలీకంగా కేసులతో సతమతం అవుతున్న వారికి ఈ కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందని పోలీసులు, న్యాయవాదులు పేర్కొంటున్నారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

స్థానికులకు మినహాయింపు ఇస్తున్నాం

● టోల్‌ప్లాజా మేనేజర్లు ● భిక్కనూరులో మండల వాహనదారులతో ప్రత్యేక సమావేశం
● వాహనదారులు తప్పకుండా ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న భిక్కనూరు సీఐ

భిక్కనూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద స్థానికులకు మినహాయింపు ఇస్తున్నామని కొన్ని సందర్భాలలో ఇతరాత్ర సమస్యల కారణంగా డబ్బులు కట్ అవుతున్న లోకల్ వారికి తిరిగి చెల్లిస్తున్నామని టోల్‌ప్లాజా మేనేజర్లు దుర్గా ప్రసాద్, ప్రకాష్ అన్నారు. గురువారం భిక్కనూరు మండల వాహనదారులు తమ వద్ద టోల్ వసూళ్లు చేస్తున్నారని ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరి ష్కారం కావడం లేదని ఆరోపిస్తూ ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో టోల్‌ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీంతో టోల్‌ప్లాజా వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తు తుందని, లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులతో మాట్లాడి భిక్కనూరు మార్కెట్ కమిటీ ఆవరణలో వాహనదారులు, ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించి టోల్‌ప్లాజా మేనేజర్లను అక్కడికి పిలిపించారు. ఈ సందర్భంగా టోల్‌ప్లాజా మేనేజర్లు మాట్లాడుతూ టోల్‌ప్లాజా వద్ద ప్రతిరోజు చాలా లోకల్ వాహనాలు వెళ్తున్నాయని, ఎవరికి టోల్ వసూళ్లు చేయడంలేదన్నారు. కొన్నిసార్లు సాంకేతిక సమస్యతో డబ్బులు కట్ అవుతున్న వారికి తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. స్థానికులు వాహనదారులు మాత్రం తప్పకుండా సైడ్ ఎగ్జిట్ ద్వారా తమ సిబ్బంది అడిగిన సరైనా పత్రాలను చూపించి వెళ్లోచ్చన్నారు. ఇకముందు సైడ్ ఎగ్జిట్‌లలో లోకల్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని, లోకల్ వాహన దారులు ఆర్సీ, ఆధార్‌కార్డులతో టోల్‌ప్లాజా వద్ద నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ టోల్‌ప్లాజా వద్ద గతంలో నడిచిన విధంగానే లోకల్ వాహనాలకు మినహాయింపు ఇవ్వాలని, ఇక నుంచి ప్రతీరోజు ఇద్దరు సిబ్బందితో రక్షణ కల్పిస్తామన్నారు. దీంతో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆందోళనను విరమించుకున్నారు. కాగా ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో టోల్ ము ట్టడి పిలుపు మేరకు టోల్‌ప్లాజా వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు, వాహనదారులు పె ద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రతీఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

● డీఎంవో డాక్టర్ తుకారం


మున్సిపల్‌లో అవగాహన కల్పిస్తున్న డీఎంవో డాక్టర్ తుకారం

ఆర్మూర్ టౌన్, జూన్12 (ఆంధ్ర జ్యోతి): వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డీఎంవో డాక్టర్ తుకారం అన్నారు. గురువారం పట్టణం లోని యూపీఎస్‌సీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రస్తుత వర్షకాలంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నందున గ్రామ పంచాయితీ మున్సి పాలిటిలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని దోమ కాటువల్ల ఎనిమిద రకాల వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని ప్రతీ గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఏఎన్ఎం ఆశ వర్కర్ల సహకారంతో ముందస్తు చర్యలతో పాటు ఆయిల్ బాల్, బ్లీచింగ్‌పౌడర్ చల్లి ఇంటి చుట్టు ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్, మెడికల్ ఆఫీసర్‌లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వాటి నివారణపై డీఎంవో డాక్టర్ తుకారాం అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు సంభవించకుండా నీటి నిల్వలు తొలగించాలని తద్వారా దోమలు నిల్వ ఉండకుండా చూడాలని వాడ్ ఆఫీసర్లకు, జవాన్లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రమేష్, మెడికల్ ఆఫీసర్ పాతిమా, కీర్తన, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, వైద్య సిబ్బంది ఆనంద్ పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

● పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ కనకరత్నం దంపతులు


కనక రత్నం దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

రామారెడ్డి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రం - ఇసన్నపల్లి గ్రామాల మధ్య దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కాలభైరవ స్వామి ఆలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ దేవ దాయ శాఖ చీఫ్ ఇంజనీర్ కనకరత్నం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ నుం చి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్తుండగా మార్గమధ్యంలో శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి చేరుకొని ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు, సింధూర పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, అభివృద్ధి గురించి ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ వివరించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ కనకరత్నం మాట్లాడుతూ ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని మొక్కిన కోర్కెలు తీరితే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుర్ల ప్రభురాం చంద్రం గుప్తా, కామారెడ్డి డివిజన్ పంచాయతీ ఇంజనీర్ బాల్ లింగం, ఏఈ సురేష్, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలి


ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

గాంధారి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తిచేయాలని ఎంపీడీఓ రాజేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని పొతంగల్ కుర్దు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణం ఏ విధంగా కొనసాగుతున్నాయని లబ్ధిదారుల నుండి అడిగి తెలుసుకున్నారు. తొందరగా నిర్మాణం పూర్తయితే బిల్లులు వస్తాయని తెలిపారు. నాణ్యతగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఎల్లారెడ్డి: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేగవంతంగా నిర్మించాలని ఎల్లారెడ్డి ఇంచార్జి ఎంపీడీవో ప్రకాష్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని మీసన్ పల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు నాణ్యమైనపౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే


చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన గూల విఠల్ కుమారుడు గోవర్ధన్ ఉన్నత చదువుల కొరకు అమెరికా వెళ్లి గత కొన్ని రోజుల క్రితం అమెరికాలో మృతి చెందాడు. అతని మృతదేహాన్ని స్వగ్రామానికి పంపగా అంత్యక్రియలు నిర్వహించారు. గురువారం మృతుని ఇంటి వద్ద దశదినకర్మ నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపి అతని ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అలాగే మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఆయనతో కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, శ్రావణ్, నాగం సురేందర్, గంగారెడ్డి, గోలి వసంతం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

తాడ్వాయి,జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పుస్తకాలను అందజేసినట్లు విద్య అధికారి రామస్వామి తెలిపారు. అనంతరం ఎంఈఓ రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత నాణ్యమైన విద్యను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జంగం నాగభూషణం తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం నివేదిత, గిరి శ్వేత, రమేష్, సుజాత, శారద, హేమంత్‌కుమార్, శ్రీహరి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

కారోబార్ల సమస్యలను పరిష్కరించాలి

గాంధారి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కారోబార్లు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు వినతి పత్రం అందించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కారోబార్ల వేతనాలు సాంకేతిక లోపం కారణంగా ఆగిపోవడంతో కుటుంబపోషణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తక్షణమే తమ సమస్యను పరిష్కరించి వేతనాలను మళ్లీ వారి ఖాతాలలో జమ చేసేలా చూడాలంటూ ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందించి నిధులు విడుదలయ్యేలా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పోర్ట్స్ పర్సన్‌మోహన్‌యాదవ్, పండరిశ్రావణ్, మనసారామ్,సాయిలు, అనిల్‌శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

దోమల నివారణకు ఆయిల్ బాల్స్ సిద్ధం చేసుకోవాలి

బీర్కూర్,జూన్ 12 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు ఆయిల్ బాల్స్ సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఓ మహబూబ్ జీపీ కార్యదర్శులకు ఆదేశించారు.గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జీపీ కార్యదర్శులతో ఎంపీడీవో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్, మండల సూపరింటెండెంట్ భానుప్రకాష్, హౌసింగ్ ఏఈ, పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై కళాకారుల అవగాహన

తాడ్వాయి,జూన్ 12 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి రామస్వామి, ప్రధానోపాధ్యాయులు సంగారెడ్డి, జిల్లా సాంస్కృతిక కోఆర్డినేటర్ రమేష్ రావు, కళాకారులు విట్టల్ రెడ్డి, మహేందర్, పోశెట్టి, లక్ష్మీనారాయణ, ప్రశాంత్ రెడ్డి, కాశీరాం,సవిత, దివ్య, లత, శిల్ప ఉన్నారు.

పెద్దమల్లారెడ్డిలో యువకుడి ఆత్మహత్య

భిక్కనూరు,జూన్ 12(ఆంధ్రజ్యోతి):కుటుంబ కలహాలతో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన స్వర్ణ బాబు(25) తల్లి దేవవ్వ భార్య మమతకు గత కొన్నిరోజులుగా గొడవలు జరుగుతున్నాయి.తనరేకుల షెడ్డులో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎల్లారెడ్డి పట్టణ బీజేపీ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి,జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ బిజెపి నూతన కార్యవర్గాన్ని గురువారం పట్టణ కేంద్రంలోని పోచమ్మ ఆలయం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా అగల్ దివిటి రాజేష్, ఉపాధ్యక్షులుగా వంగ పల్లి కాశీనాథ్, రమేష్, అల్లం స్వరూప, పోచయ్య, సెక్రటరీలుగా శంకర్, పద్మ, శ్రీను, జాయింట్ సెక్రెటరీలుగా శివకుమార్, రమేష్, పద్మ,అల్లం పం డరి, కోశాధికారిగా అగల్ దివిటి గజానంద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది సీఎంనిధి కోసం దరఖాస్తు చేసుకున్న బాధి తులకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయి బాబా, నాయకులతో కలిసిఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల,శివాపూర్, సోమార్‌పేట్, సాతెల్లి గ్రామాల్లో ఉన్న బాధితుల ఇంటి వద్దకు వెళ్లి మొత్తం రూ 89వేల సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా రెవెన్యూ సదస్సులు

● బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి


సంఘంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్

నసురుల్లాబాద్,జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కారం చూపేలా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం మండలంలోని సంగం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడారు. రెవిన్యూ సదస్సులలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న దరఖాస్తు చేసు కోవాలని, ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల సమస్యలన్నీ పరిష్కా రం అవుతాయని ఆమె తెలి పారు. ఆమె వెంట తహసీల్దార్ సువర్ణ, ఆర్ఐ వెంకటస్వామి, ప్రియాంక, రెవెన్యూసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్: బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో అధికారులు రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ లత,డీటీ, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: మండలంలో భూభారతి రెవెన్యూ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. గురువారం మండలంలోని రాచూర్, పెద్ద శక్కర్గ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఇందులో పలువురు రైతులు ప్రజలు భూ సమస్యలపై దరఖాస్తులు పెట్టుకున్నారు. మండలం లో ఇపంటివరకు జరిగిన రెవెన్యూ సదస్సులో 543 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ ముజీబ్ వెల్లడించారు. భూభారతి రెవెన్యూ సద స్సులు ఈనెల 20 వరకు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో గిర్ధవర్ శంకర్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి:రైతుల భూముల సమస్యల పరిష్కారం కొరకే గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్, లక్ష్మాపూర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూముల సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశమని, భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. రెండు గ్రామాలలో కలిసి మొత్తం 104 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రామారెడ్డి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి ద్వారా రైతులు, ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కామారెడ్డి ఆర్డీవో కె. వీణ పేర్కొన్నారు. రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం గురువారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి సర్వే ఏరాటు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా దరఖాస్తులు ప్రజల ద్వారా 116 స్వీకరించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రామారెడ్డి తాసిల్దార్ ఉమలత, డిప్యూటీ తాసిల్దార్ కిష్టయ్య, రెవెన్యూ ఇన్‌సెక్టర్ రవికాంత్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, మాజీ సర్పంచ్ రాజనర్సు,కార్యదర్శి, ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ అప్పశెట్కార్

బిచ్కుంద, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ అప్పశెట్కార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయమార్కెట్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన బిచ్కుంద మున్సిపాలిటి అభివృద్ధి కోసం రూ.15 కోట్ల నిధులు మంజూరైనట్లు డ్రైనేజీ, సీసీ రోడ్లు మౌలిక సదుపాయాల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం లక్షల కోట్లతో మిషన్ భగీరథ ద్వారా నీళ్ల సరాఫరాలో పైప్‌లైన్‌ల లీకేజీలతో నీరు కలుషితమై త్రాగేందుకు వీల్లెకుండా ఉంటున్నాయన్నారు. మున్సిపాలిటి పట్టణ పరిధిలోని ప్రజలందరికి స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకు ప్రభుత్వానికి రూ.40 కోట్ల ప్రతిపాదనలను ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు మంజూరుకు కృషిచేసినట్లు తెలిపారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కొరకు రూ.26 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, అలాగే మున్సిపాలిటి నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరు కృషిచేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని అన్నదమ్ముల చెరువు నుండి మిని ట్యాంక్ బండ్ కమ్మరి చెరువు వరకు కూడుకుపోయిన కాలువల శాశ్వత పనులకు 6 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలోని పర్యాటక కేంద్రంలో భాగంగా నిజాంసాగర్‌ను తీర్చిదిద్దేందుకు రూ.20 కోట్లకు గాను 10 కోట్ల నిధులు మంజూరైనట్లు అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే దృష్టిసారించారని తెలిపారు.ఇల్లులేని పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు పెద్ద తక్కడ పల్లి రోడ్డులో గల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి 500 ప్లాట్ల వరకు ఏర్పాటుచేసి బీడీ కార్మికులకు అర్హులైన వారందరిని గుర్తించి దసరావరకు పంపిణీచేస్తామన్నారు.సెంట్రల్ లైటింగ్ పనులలో జాప్యం,పనులను నిలిపివేసిన విషయమై సదరు కాంట్రాక్టర్ ఆర్‌అండ్‌బీతో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మందలించి ఆరు నెలలో పూర్తి అవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యులు విఠల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాంరెడ్డి,దేవరశెట్టి అశోక్,పార్టీ అధ్యక్షుడు గంగాధర్, నౌషానాయక్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక నిధికి విరాళం

కామారెడ్డిటౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): దేశరక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరువలేనివని విద్యుత్‌శాఖ మాజీ ఉద్యోగి క్రిష్ణమూర్తి శర్మ అన్నారు. గురువారం ప్రాంతీయ సైనిక సంక్షేమాధికారి రమేష్‌కు సాయుధ దళాల పతాకి నిధికి రూ.1లక్ష విరాళంను అందించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గంగామోహన్, ఉమేర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలి

సదాశివనగర్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను గ్రామగ్రామాన ప్రతివ్యక్తికి తెలిసెలా కార్యకర్తలు కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. గురువారం అడ్లూర్ ఎల్లారెడ్డిలో కార్యకర్తలతో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశం కోసం మోడీ పాటుపడుతున్న విధానాన్ని దేశభద్రతతో ప్రధాని తీసు కుంటున్న నిర్ణయాలను ముఖ్యంగా చర్చించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టా లని, కార్యకర్తలు మరింత పటిష్టంగా పనిచే యాలన్నారు. ఈకార్యక్ర మంలో బీజేపీమండల నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

నసురుల్లాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూర్యకాంత్ అన్నారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉంచుకోకుండా, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనేల చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

గాంధారి,జూన్ 12(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామం వద్ద ఆటో రోడ్డు ప్రమాదానికి గురై గుంతలో పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న గాంధారి గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురికి గాయాలు అయ్యాయి.ఆటో రోడ్డు కిందికి దిగడంతో ఒక్కసారిగా గుంతలో పడిపోగా అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలు కాగా మిగిలిన ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. స్థానికులు వారిని 108 వాహనంలో బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఒకే ఇంట్లో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు

గాంధారి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన మంగత్యనాయక్, లాలిబాయ్ దంపతుల కూమారుడు సురేష్‌కు బుధవారం వెలువడిన ఎస్‌బీఐ ఫలితాల్లో ఉద్యోగం సాధించాడు. ఆయన కుటుంబంలో రమేష్ జూనియర్ లెక్చరర్‌గా, సుజాత నర్సింగ్ ఆఫీ సర్‌గా ఉద్యోగాలను సాధించారు. దీంతో గ్రామంలోని మిత్రులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

(5వ పేజీ తరువాయి)

ఆఫీసర్ స్రవంతి, సాధన కో ఆర్డినేటర్ గిరిజలు పాల్గొన్నారు.

టెక్రియాల్‌లో చిల్డ్రన్ పార్క్ ప్రారంభం

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టెక్రియాల్‌లో చిల్డ్రన్‌పార్క్‌ను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రారంభించారు. పార్క్ ఈ ప్రాంతంలోని పిల్లలందరికీ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పార్కును ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ శంకర్, వార్డు ఆఫీసర్ దీప్తి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ పర్వేజ్, హార్టికల్చర్ సూపర్‌వైజర్ అఖర్, మాజీ కౌన్సిలర్ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి

సదాశివనగర్: ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేలా చూడాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ పాఠశాలకు రంగులు వేయించడం తదితర కార్యక్రమాలను చేపట్టిన శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డిని అభినందించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రభుత్వ బడుల పట్ల శ్రద్ధ వహించి ఎవరో వస్తారని ఏదో చేస్తారని వేచి చూడకుండా గ్రామాల్లోని పాఠశాలలను తమకు అనుకూలంగా అభివృద్ధి చేసుకుంటే తమ గ్రామ పిల్లలకే మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని విధాల సహకరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధించడానికి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. మధ్యాహ్న భోజనం పాఠశాలల పనితీరు ఉపాధ్యాయుల బోధన తీరు గ్రామస్థులు కనిపెడుతూ ఉంటే విద్యార్థులకు మరింతమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈవోయోసఫ్, సింగిల్‌విండో చైర్మన్ సదాశివరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు ముదాం సత్యం, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

భిక్కనూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కొత్తగా పట్టాపాస్ బుక్కు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని భిక్కనూరు ఏఈవో వినోద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొత్తగా పట్టాపాస్ బుక్కు పొందిన రైతులు రైతుభరోస దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి పట్టాపాస్‌బుక్కు జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ తో రైతువేదికలో ఈ నెల 20తారీఖు లోపు అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బియ్యం పంపిణీలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో జిల్లా

(5వ పేజీ తరువాయి)

దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు. ఒకేసారి మూడు నెలలకు సంబంధించి బియ్యం ఇస్తుండడంతో లబ్ధిదారులు దుకాణాలకు ఎగబడుతు న్నారు. జూన్ నెలలో ఎప్పుడైన బియ్యాన్ని తీసుకోవచ్చని చెబుతున్నా దొరుకుతుందో లేదోనని ఆతృతతో కార్డు లబ్ధిదారులు షాపుల వద్ద క్యూ కడుతున్నారు. సర్వర్ రాకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఈ సమస్య కొద్దిగా తగ్గుముఖం పట్టినట్లు అధికారులు చెబుతున్నారు.

97 శాతం రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేశాం

● మల్లికార్జున్, డీఎస్‌వో, కామారెడ్డి

జిల్లాలో 578 రేషన్ దుకాణాల నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు 2.56 లక్షల రేషన్ కార్డుదారులకు మూడు నెలల కోటాకు సంబంధించి 17,711 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ఇప్పటికే 7 ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి 578 రేషన్ దుకాణాలకు 16,500ల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేశాం. అంటే 97 శాతం బియ్యం సరఫరా పూర్తవడంతో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉంది.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ


సీతారాంపూర్‌లో పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

దోమకొండ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలంలోని సీతారాంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం దత్తాద్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా మొదటిరోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయ్యడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆసాని సంతోష్‌రెడ్డి, నాయకులు సత్యానారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విత్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భిక్కనూరు:ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కుట్టిన యూనిఫాంలను సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ బీమయ్య, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటీవ్ కరుణాకర్, ఏపీడీ మురళీకృష్ణ గురువారం భిక్కనూరు బాలికల ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన విద్యార్థుల యూనిఫాంల తయారిని మహిళా సంఘాల ప్రతినిధులు విజయవంతంగా నిర్వహించారని అభినందించారు.ఈకార్యక్రమంలో ఎంఈవో రాజ్ గంగారెడ్డి, డీపీఎం సుధాకర్, ఏపీఎం శ్రీనివాస్, సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధారి: మండలంలోని ముదెల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు గురు వారం పాఠ్యపుస్తకాలనుపంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉంటాయని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించా లని తెలిపారు. గాంధారి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు.విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు సూచించారు.

నెమ్లి సాయి ఆలయంలో పూజలు

నసురుల్లాబాద్,జూన్ 12(ఆంధ్రజ్యోతి):నస్రులాబాద్ మండలంలోని నెమలి ఆలయంలో గురువారం భక్తులుసాయి ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ నెమలి సాయి ఆలయం మినీ షిరీడిగా అవతరించిందన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్నిచేపట్టారు.భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా ఆలయకమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఎల్లారెడ్డి డివిజన్ విద్యుత్ అధికారుల కొత్త ఫోన్ నంబర్లు

లింగంపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారుల పాత ఫోన్ నంబర్ల స్థానంలో కొత్త ఫోన్ నంబర్లను కేటాయించారు. ఎల్లారెడ్డి డివిజన్‌లోని విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు ఇలా ఉన్నాయి.. ఎల్లారెడ్డి డీఈ 8712487063, ఏఈ టెక్నికల్ 8712482337, ఏఈ కమర్షియల్ 8712482338, ఏడీఈ ఎల్లారెడ్డి 8712482335, ఏఈ ఎల్లారెడ్డి 8712482330, ఏఈ నాగిరెడ్డిపేట 8712482319, ఏడీఈ లింగంపేట 8712482308, ఏఈ లింగంపేట 8712482292, ఏఈ శెట్పల్లిసంగారెడ్డి 8712482306, ఏఈ గాంధారి 8712482282, ఏఈ సర్వాపూర్ 8712482298, ఏఏఓ ఎల్లారెడ్డి 8712482332 విద్యుత్ వినియోగదారులు ఏవైనా విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడుపై అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించుకోవచ్చునని డీఈ తెలిపారు.

సొసైటీలలో ఎరువులు సిద్ధం : ఏవో

మద్నూర్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోనీ సొసైటీ, ఎరువుల దుకాణాలలో డీఏపీ, యూరియా మందులు సిద్ధంగా ఉన్నాయని మద్నూర్ వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని సొసైటీలతో పాటు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల వ్యాపారులు ఎరువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని సూచించారు.వచ్చిన స్టాక్ ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని, రోజు వారి స్టాక్ ఎంత ఉందో స్టాక్ బోర్డుపైరాయాలని, ఈపాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని సూచించారు. రైతులు స్పిక్,డీఏపీ, కాకుండా అన్ని కంపెనీల డీఏపీలను కొనుగోలు చేయాలని, అన్ని డీఏపీలలో 18.46.0 నే ఉంటుందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ సీఈవో బాబురావు, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

వాహనాల ట్యాక్స్ కట్టకుంటే 3 రేట్లు వసూళ్లు చేయబడుతాయి

కామారెడ్డిటౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి వాహనాల ముమ్మర తనిఖీలు చేశామని జిల్లా రవాణాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డితెలిపారు. నాలుగు పాఠశాలల బస్సులను సీజ్ చేశామని తెలిపారు. ఇందులో రుండు ట్యాక్స్, ఒకటి పర్మిట్,మరో కటి ఫిట్‌నెస్ లేని బస్సులు ఉన్నాయని తెలిపారు. వాటితో పాటు దాదాపు 20 వరకు ట్యాక్స్ లేకుండా రోడ్డుమీద తిరుగుతున్న వాహనాలను గుర్తించి 3 రేట్లు జరిమానా విధించామని తెలిపారు. వాహనాల నిర్ణిత సమయంలో ట్యాక్స్‌లను చెల్లించాలని తాము తనిఖీలు చేసిన సమయంలో ట్యాక్స్ లేకుండా పట్టుబడితే 3 రేట్లు ట్యాక్స్ వేస్తామని తెలిపారు.

సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కేసులు


బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో నిలిపి ఉంచిన వాహనాలు ఇవే..

బీర్కూర్,జూన్ 12 (ఆంధ్రజ్యోతి):సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని మద్నూర్ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ కవిత హెచ్చరించారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని మంజీరా నది దారిలో స్పెషల్ డ్రైవ్ కింద వాహనాల తనిఖీలు చేపట్టా రు. రహదారిగుండా వెళ్తున్న వాహనాలను నిలిపి వాహనాలకుసంబంధించిన లైసెన్స్,ఫిట్ నెస్, పొల్యూషన్, అంతరాష్ట్ర అనుమతులు, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేనిఐదు వాహనాలను పట్టుకున్నారు.వాహనాలను బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అప్పగించారు.వాహనాలపైకేసులునమోదు చేసిజరిమానా విధించారు.